కమనీయం.. సీతారాముల కల్యాణం


ముదిగొండ : ముత్తారంలో కల్యాణంలో సీతారాములవారు

కూసుమంచి: అమ్మవారి తాళిబొట్టు చూపిస్తున్న పురోహితుడు

ఎర్రుపాలెం: కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు

ఘనంగా శ్రీసీతారాముల కల్యాణం

ఊరూరా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

రాములోరి పెళ్లి చూసి తరించిన భక్తజనం

భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు.. రామనామ సంకీర్తనల నడుమ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం నేత్రపర్వంగా సాగింది.

భక్తులు శ్రీరామ నవమి పర్వదినాన్ని శక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లోని చలువపందిళ్లలో కల్యాణరాముడు కొలువై భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు తమ ఇండ్లను మామిడి తోరణాలతో శోభాయమానంగా అలంకరించుకొని పుణ్యస్నానాలు ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి సమీప ఆలయాలకు చేరుకొని జగదభిరాముడు, సీతాదేవిల కల్యాణాన్ని కనులారా తిలకించి తరించారు. ఆలయ కమిటీలు అందజేసిన పానకం, పులిహోర ప్రసాదాలు స్వీకరించారు. పలుచోట్ల అన్నదానం చేశారు.

– నెట్‌వర్క్


వైరాటౌన్ : సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మం రూరల్: టీఎన్‌జీవోస్ కాలనీలో..

రఘునాథపాలెం : పాండురంగాపురంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతి

మధురైలో గుండెపోటుకు గురైన సీపీఎం నేత

నివాళులు అర్పించిన ప్రముఖులు

శ్రీకాంత్ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

శ్రీకాంత్ భౌతికకాయాన్ని సందర్శిస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మం కమాన్‌బజార్/ ఖమ్మం, ఏప్రిల్ 6 : సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఖమ్మంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. సీపీఎం అఖిల భారత మహాసభలకు రెండ్రోజుల కిందట మధురై వెళ్లిన ఆయన శనివారం తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. దీంతో అక్కడ స్థానిక అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గుండెపోటుతో మరణించారు. శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం నగరంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశలోనే ఎస్ఎఫ్ఐ వైపు ఆకర్షితుడై 37 సంవత్సరాలుగా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. శ్రీకాంత్ భౌతికకాయాన్ని ఆసుపత్రిలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పి.సువర్శన్‌రావు సందర్శించి నివాళి అర్పించారు. వారితోపాటు వేర్వేరు ప్రకటనలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ సీనియర్ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు, బాగం హేమంతరావు తదితరులు నివాళి అర్పించారు. శ్రీకాంత్ మృతి బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వైరాటౌన్, ఏప్రిల్ 6: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీకాంత్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు అన్నారు. మధురైలో జరుగుతున్న అఖిల భారత మహాసభలకు ప్రతినిధిగా హాజరై ఉండగా ఆదివారం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ కమిటీ సంతాపం ప్రకటించింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపింది.

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 6: సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోసంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్ అన్నారు. శ్రీకాంత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

T.G.CO-OP OILSEEDS GROWERS' FEDN Ltd.,
9th Floor, Parisrama Bhavan, Basheerbagh, Hyderabad-500004.
TEL No: 040-23235501 / 02. E-mail: info@tgoilfed.in
No./ P&P/Palm Nut Transport/389/2020-21 Dt: 05.04.2025

E TENDER/ BOX TENDER NOTICE

TGOILFED, Hyderabad invites E-Tender/Box Tender from registered and experienced transporters who are in transportation field and able to arrange the vehicle transport the palm nuts as per our requirement at any movement for the **Transportation of Palm nut for a period of Two years from Oil palm Processing plant Ashwaraopet to Oil Palm processing plant Apparaopet, Bhadradri Kothagudem Dist., Telangana State.** The cost of the Tender Schedules is **Rs.2000/-** and can be collected from OPP Ashwaraopet, OPP Apparaopet and TGOILFED Head office, Hyderabad from **07.04.2025, 10.30 AM.** Publish of e-Tender **07.04.2025, 05.00 PM** and last date for uploading e-Tender /Submitting box tender document **15.04.2025, 3.00 PM.** All Details related to EMD & Tender Document will be available in e-Tender Website: **https://tender.telangana.gov.in. Contact No.: 9618888184,** Manager (P&P) - J. Satyanarayana.

Sd/- MANAGING DIRECTOR

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వైరాలో ఉప ముఖ్యమంత్రి భట్టి పర్యటన

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

వైరాటౌన్, ఏప్రిల్ 6: రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం వైరాలో పర్యటించారు. 100 పడకల హాస్పిటల్ పనులను పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్నానాల లక్ష్మీపురం ఆలయంలో పూజలు

వైరాటౌన్, ఏప్రిల్ 6: వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదివారం పర్యటించారు. గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రూప్ వన్ ర్యాంకర్ లక్ష్మీ సాహితిని శాలువాతో సన్మానించారు.

ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, ఏప్రిల్ 6 : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్వంచ మండలం జగన్నాథపురం వద్ద కొలువైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించారు. భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవానికి హాజరై తిరిగి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యంలో ఉన్న పెద్దమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎంపీ రవిచంద్రను సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

ఘనంగా రెజోనెన్స్‌శ్రీనగర్ వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జడ్జి రాజగోపాల్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 6 : ఖమ్మం నగరంలోని రెజోనెన్స్‌శ్రీనగర్ పాఠశాల స్టిమ్యులస్ 2025 వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి జి రాజగోపాల్ హాజరై ప్రసంగించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థి దశ ఎంతో విలువైనదని, గొప్ప లక్ష్యాలను ఎంచుకొని దానికి అనుగుణంగా నిరంతర ప్రణాళికతో విజయాలను సాధించాలని సూచించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు.డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అడుగంటుతున్న అన్నదాత ఆశలు

- పొట్టదశలో ఎండిపోతున్న వరి, మొక్కజొన్న
- చింతగండి చెరువులో అడుగంటిన భూగర్భ జలాలు
- రేగళ్ల, తుమ్మలగూడెం, చొప్పాల గ్రామాల రైతుల అవస్థలు

రేగుళ్ల గ్రామం చింతగండి చెరువు కింద ఎండిపోయిన మొక్కజొన్న పంట

కరకగూడెం, ఏప్రిల్ 6: మండలంలోని పలు గ్రామాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కరువు పరిస్థితులు రోజురోజుకూ ఆందోళకరంగా మారుతున్నాయి. మండలంలోని రేగుళ్ల, తుమ్మలగూడెం, చొప్పాల గ్రామాలకు సమీపంలో ఉన్న చింతగండి చెరువు కింద వందల ఎకరాల పంటలు సాగవుతున్నాయి. అయితే గత వర్షాకాలంలో చెరువుకు గండిపడడంతో ఇరిగేషన్ అధికారులు కనీసం అటువైపు చూడకపోవడంతో చెరువులో నీళ్లు అన్ని వృధాగా పోయాయి. దీంతో యాసంగి సాగు చేసిన వరి, మొక్కజొన్న రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. ఒకవైపు చెరువులో నీరు లేకపోవడం.. మరోవైపు పొట్టదశకు వచ్చిన పంటలకు బోరు నీరు కూడా అందడం లేదు, దీంతో పంటలు ఎండిపోతున్నాయి. అయితే గతేడాది చెరువుకు గండి పడితే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపానపోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొట్ట దశలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలు రైతుల కండ్ల ముందు ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతుల పంటలు పరిశీలించి పంట నష్టపోయిన వారికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

చెరువు గండి పూడ్చాలి

చింతగండి చెరువు కింద ప్రతి ఏటా చుట్టుపక్కల మూడు గ్రామాల రైతుల పొలాలకు, అపరాల పంటలకు, యాసంగి సాగుకు సాగునీరందేది. అయితే గతేడాది వర్షాకాలం చెరువుకు గండి పడి నీరంతా వృధాగా పోయి చెరువులో చుక్కనీరు లేకుండా అయింది. అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి నీరు అందడం లేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

– గోగు కృష్ణ, రైతు, రేగుళ్ల గ్రామం

పంటలు ఎండిపోతున్నాయి

ఆరుగాలం కష్టపడి రేయింబవళ్లు శ్రమించి పండించిన పంటలు సాగునీరు అందక నోటికాడికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయి. రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాం పూర్తిగా ఎండిపోయింది. కళ్లముందు పంటలు ఎండిపోతుంటే ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు. అధికారులు స్పందించి సాగునీరు అందిస్తే పంటలు బతుకుతాయి. లేకపోతే అంతే సంగతులు.

– రాజేశ్వరి, రైతు, రేగుళ్ల గ్రామం, కరకగూడెం మండలం

ధాన్యం వెంటనే అన్‌లోడ్ చేయాలి

మిల్లర్‌తో మాట్లాడుతున్న డీఎస్‌వో చందన్‌కుమార్

ముదిగొండ, ఏప్రిల్ 6: రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లుల వద్ద అన్‌లోడ్ చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్లును ఆయన ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని నిరంతరం పరిశీలించాలని, తేమశాతం రాగానే కేటాయించిన మిల్లుకు తరలించాలన్నారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ సమస్య రాకుండా ముందే ఏర్పాట్లు చేసుకోవాల, మిల్లుల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎటువంటి కోత లేకుండా ధాన్యం ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

బిడ్డను చూపుతున్న 108 సిబ్బంది

పెనుబల్లి, ఏప్రిల్ 6: మండల పరిధిలోని తాళ్లపెంట గ్రామానికి చెందిన డీ.సుఖి అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేశారు. అక్కడకు చేరుకున్న 108 సిబ్బంది ఆమెను అంబులెన్స్‌లో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ప్రసవించింది. ఈఎంటీ టీ.రామరావు, పైలెట్ రాధాకృష్ణ ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి అనంతరం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉండడంతో కుటుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు చీరెలు పంపిణీ

పేద మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మధిర, ఏప్రిల్ 6: మధిర పట్టణంలోని సేవాసమితి ఆధ్వర్యంలో మధిర 15వ వార్డు కౌన్సిలర్ కోనా ధనికుమార్, సుచరిత నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. మధిర సేవాసమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ.. పేదల కోసం తనవంతుగా చీరెలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోనా సుచరిత, కోనా దామోదర్‌రావు, తన్నీరు రామకృష్ణ, లింగంపల్లి అప్పారావు, వేముల నవీన్‌కుమార్, చల్లా సత్యనారాయణ, చలువాది కృష్ణమూర్తి, దాచేపల్లి రాము, బోనాల నాగేశ్వరరావు, చేడే రామకోటేశ్వరరావు, మహంకాళి శ్రీనివాసరావు, ఇన్‌స్టైల్ రాము, వట్టే సైదులు, ఎస్.కే.మౌళాలి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువకులకు దుస్తులు పంపిణీ

దుస్తులను అందజేస్తున్న కొండయ్య

మధిర, ఏప్రిల్ 6: మధిర పట్టణంలోని ఆజాద్‌రోడ్డులో ప్రముఖ సంఘ సేవకుడు లంకా కొండయ్య నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా దాతలు వితరణ చేసిన పాతబట్టలను ఆదివారం కొండయ్య ఇంట్లో ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన గిరిజన, గోండు కూటింభికుల, యువకులకు వారికి కావాల్సిన దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

కొణిజర్ల, ఏప్రిల్ 6: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.కే.ఖాసీం పిలుపునిచ్చారు. ధర్నా విజయవంతం కోరుతూ ఆదివారం కొణిజర్లలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కొనసాగుతున్న ఈ మరణకాండను నిలుపుదల చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు యావత్ సమాజమే గొంతెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అడవుల్లో ఉన్న వేలాది ఎకరాల్లో ఖనిజ సంపదను ఆదాని వంటి బడా పెట్టుబడిదారులకు అడవులను అప్పజెప్పడం కోసమే ఈ అత్యాకాండ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బాణోతు కిషన్, ఆంగోతు భాష, భూక్యా శంకర్, గడ్డం ఉదయ్, గుగులోతు బాబు, చల్ల ఉపేందర్, నరేష్, రొంటే గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టెన్త్ స్పాట్

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 6 : ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సోమవారం టెన్త్ స్పాట్ ప్రారంభంకానుంది. ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే స్పాట్ ప్రక్రియలో భాగంగా అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించిన జిల్లాకు కేటాయించిన సమాధాన పత్రాలు జిల్లాకు చేరాయి. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచగా, కొడింగ్ అధికారులు మూల్యాంకనం చేసేందుకు అవసరమైన రీతిలో సబ్జెక్ట్‌ల వారిగా సపరేట్ చేస్తున్నారు. సీఈలు, ఏఈలు,స్పెషల్ అసిస్టెంట్‌లు ఉదయం 9గంటల వరకు స్పాట్‌లో రిపోర్ట్ చేయాలని క్యాంప్ ఆఫీసర్ ఏటూరి సోమశేఖరశర్మ వాట్సాప్ ద్వారా అందరికి సమాచారం అందించారు.

మినహాయింపు ఇవ్వాలి

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి స్పాట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డీఈఓని కలిసి వినతిపత్రం అందజేశారు. యలమద్ది వెంకటేశ్వర్లు, విజయఅమృత్, లింగం సతీష్ పాల్గొన్నారు.